GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 224 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 05-02-2025 | పేజీలు : 3

## కులగణన నివేదికను ప్రవేశపెట్టిన సీఎం
## ఆమోదించిన అసెంబ్లీ

**టి మీడియా, ఫిబ్రవరి 4, హైదరాబాద్:**



సామాజిక, ఆర్థిక సర్వే, ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదికలపై చర్చే ప్రధాన అజెండాగా అసెంబ్లీ ఉయభ సభలు ఇవాళ సమావేశమయ్యాయి. కులగణన ఎస్సీ వర్గీకరణ అంశాలపై శాసనసభలో చర్చ జరుగుతున్నది. అసెంబ్లీలో కులగణన సర్వే నివేదికను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 మంది (17.34 శాతం) ఉన్నారు. బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది (46.25 శాతం) ఉన్నారు. ఎస్టీలు 37,05,929 మంది (10.45 శాతం) ఉన్నారు. ముస్లిం మైనారిటీలు 44,57,012 మంది ( 12.56 శాతం) ఉన్నారు. ముస్లిం మైనారిటీల్లో బీసీలు 35,76,588 మంది (10.08 శాతం) ఉన్నారు. ముస్లిం మైనారిటీల్లో ఓసీలు 8,80,424 మంది (2.48 శాతం) ఉండగా.. ఓసీలు 56,01,539 మంది ( 15.79 శాతం) ఉన్నారని సీఎం వెల్లడించారు.

# సర్వేలో పాల్గొనని రాజకీయ ప్రముఖులు

- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో బీసీల జనాభా కోటి 64 లక్షలు
- స్థానిక ఎన్నికల్లో 42 శాతం సిట్లు ఇవ్వడానికి సిద్ధం

**టి మీడియా, ఫిబ్రవరి 4, హైదరాబాద్ బ్యూరో :**

సామాజిక కులగణన సర్వేలో అనేక మంది ప్రముఖులు పాల్గొనలేదని అసెంబ్లీలో తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం ఇంటింటి సర్వే చేస్తే కొందరు ప్రముఖులు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. అసెంబ్లీలో నేడు జరిగిన కులగణన సర్వేపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వేలో పాల్గొనని వారు ఎవరెవరో పేర్లతో సహా సభ ముందు పెట్టారు . బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. ఇదే విషయంపై పలువురిని అడిగితే "నువ్వు ఇచ్చిన సర్వేలో ఐదో పేజీలో భూమి వివరాలు అడిగాం. ఒక్క దెబ్బకు ఎవరూ సమాచారం ఇవ్వలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.మూడు కోట్ల 54 లక్షల మంది సర్వేలో పాల్గొంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులంతా వివరాలు ఇచ్చారని తెలిపారు. కానీ భూముల వివరాలు అడిగినందుకే కొందరు సర్వేలో పాల్గొనకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత ముఖ్యమైన చర్చలో తప్పుడు నివేదకలు తీసుకువచ్చి రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు.తాము చెప్పిన ప్రకారం 15 శాతం ఓసీలు ఉంటే, ఓసీలు 21శాతం అంటూ తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం అని.. మేం చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా 56 శాతంగా ఉందన్నారు. సర్వేపై అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాయల్ శంకర్ అపోహలు సృష్టించేలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు.1930 నుంచి ప్రతీ పది సంవత్సరాలకు జనాభా లెక్కలు చేశారని తెలిపారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత స్వీకరించక ఈరోజు వరకు జనాభా లెక్కలు చేయడం లేదని అన్నారు. బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీ ఇష్టం లేని కారణంగా జనాభా లెక్కలు చేయడం లేదని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చాక 70 సంవత్సరాలు కొనసాగిన జనాభా లెక్కల ప్రక్రియ మోదీ ప్రధాని అయ్యాక ఎందుకు జరగడం లేదని నిలదీశారు. 2024లో చేపట్టిన ఈ లెక్కలే.. అధికారిక లెక్కలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారికంగా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజాప్రతినిధులుగా ఉండే పక్కదారి పట్టించి%ొ% వివరాలు ఇవ్వకుండా సభలో తప్పుడు లెక్కలు చ ా వ ు త ు న్నా ర ని మండిపడ్డారు. సర్వేలో పాల్గొనని ఎమ్మెల్యేలు సర్వేలో పాల్గొని వివరాలు ఇవ్వాలన్నారు. ఇన్ని సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఇప్పటికైనా బలహీన వర్గాల కోసం పనిచేద్దామని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఆ నాయకులు పాల్గొనలేదు**

**తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేలో కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు, పద్మారావు, డీకే అరుణ పాల్గొనలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూముల వివరాలు చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ కుటుంబం సర్వేలో పాల్గొనలేదన్నారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే అధికారిక డాక్యుమెంట్ అయితే నివేదికను ఎందుకు కేబినెట్ లో పెట్టలేదని ప్రశ్నించారు. అలాగే అసెంబ్లీలో ఎందుకు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, బీజేపీ, బీఆరెస్ లు సిద్ధమా? అని సవాల్ విసిరారు.**



### 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు

కులగణన కోసం రాష్ట్రంలో 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని, రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించామని పేర్కొన్నారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని, దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సర్వే నివేదికలో జనాభా లెక్కలలపై తేడాలు ఉన్నాయన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలకు...
# అంతా రెడీ





- నేడు పోలింగ్ ప్రక్రియ
- త్రిముఖ పోరులో గెలుపెవరిదో?
- పథకాలనే నమ్ముకున్న మూడు పార్టీలు

**టి మీడియా, ఫిబ్రవరి 4, ఢిల్లీ :**

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. హస్తినలో ఓట్ల పండుగకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. పోలింగ్ ప్రక్రియ బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుంది. 1.56 కోట్ల మందికిపైగా ఢిల్లీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా పోటీ నెలకొంది.

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరి భవితవ్యాన్ని తేల్చేందుకు మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 13,766 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓట్లు వేయనున్నారు. హోమ్ ఓటింగ్ సౌకర్యం ద్వారా అర్హత కలిగిన 7,553 మంది ఓటర్లలో 6,980 మంది ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో పాల్గొనే సీనియర్ సిటిజన్లు, వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారి కోసం ప్రత్యేకంగా 733 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (%ుమీ%) యాప్‌ను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. దీని ద్వారా ఓటర్లు లైవ్‌లో పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్ల రద్దీపై సమాచారాన్ని చెక్ చేసుకోవచ్చు.

**భారీ భద్రతా ఏర్పాట్లు**

ఎన్నికల నిర్వహణ కోసం భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 220 కంపెనీల పారామిలిటరీ దళాలను, 35,626 మంది ఢిల్లీ పోలీసు సిబ్బందిని, 19,000 మంది హోమ్ గార్డులను ఎన్నికల సంఘం మోహరించింది. దాదాపు 3,000 పోలింగ్ బూత్‌లను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఆయా ప్రదేశాలలో డ్రోన్‌తో నిఘాతో పాటు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నచోట అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నారు. అక్కడ క్విక్ రియాక్షన్ టీమ్‌లు (%ు=%) అందుబాటులో ఉంటాయి.

**త్రిముఖ పోరు**

అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్- తన పాలనాపరమైన ఘనతలు, సంక్షేమ పథకాలపై ఆధారపడి మూడోసారి వరుసగా అధికారంలోకి రావాలని యత్నిస్తోంది. 25 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఢిల్లీ గద్దపై జయకేతనం ఎగురవేయాలనే పట్టుదలతో బీజేపీ ఉంది. 2013 వరకు వరుసగా 15 సంవత్సరాలు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ చతికిల పడింది. కనీసం ఒక్క సీటును కూడా గెలవలేకపోయింది. కనీసం ఈసారైనా అధికారంలోకి రావాలని హస్తం పార్టీ భావిస్తోంది.

ఢిల్లీలో సోమవారం(ఫిబ్రవరి 3న) సాయంత్రం 6 గంటలకు అధికారికంగా ఎన్నికల ప్రచారం ముగిసింది.

**మహామహుల ప్రచారం**

ఎన్నికల ప్రచారంలో బీజేపీ తరపున ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హోరెత్తించారు. ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇక కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముమ్మర ప్రచారం చేశారు. ఆప్, బీజేపీని లక్ష్యంగా చేసుకొని వారిద్దరూ విరుచుకుపడ్డారు. ఢిల్లీలో 'శీష్ మహల్'(కేజ్రీవాల్ అధికారిక నివాసం), యమునా నది నీటి నాణ్యత తగ్గిపోవడం, ఓటర్ల జాబితా ట్యాంపరింగ్, శాంతిభద్రతలు, మహిళా సంక్షేమం వంటి అంశాలను రాహుల్, ప్రియాంక లేవనెత్తారు.

**అందరివీ సంక్షేమ అజెండాలే**

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పూర్తిగా సంక్షేమ అజెండానే నమ్ముకుంది. విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణాలు, ఆటో, టాక్సీ డ్రైవర్లకు బీమా, ఆలయ పూజారులు, గురుద్వారా గ్రంథీలకు రూ. 18,000 ఆర్థిక సహాయం అందిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. బీజేపీ సైతం ఇలాంటి పలు హామీలు ఇచ్చింది. గర్భిణులకు రూ.21,000 ఆర్థిక సహాయం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వాగ్దానం చేసింది. నెలకు రూ.8,500 నిరుద్యోగ భృతిని అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఢిల్లీ ప్రజలు ఏ పార్టీని ఆశీర్వదించారు అనేది ఫిబ్రవరి 8న తెలిసిపోతుంది.

## పథకాలపై నిరంతరం
# అభిప్రాయ సేకరణ

### పథకాల అమలుపైనా సీఎం చంద్రబాబు సమీక్ష

**టి మీడియా, ఫిబ్రవరి 4, అమరావతి :**



ప్రభుత్వ పథకాల అమలుకు నిరంతరం అభిప్రాయ సేకరణ నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించిన సీఎం, పథకాల అమలులో ఏ స్థాయిలోనూ సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదని స్పష్టం చేశారు. పింఛన్ పంపిణీని ఉదయం 5 గంటలకే మొదలుపెట్టాల్సిన అవసరం లేదన్నారు.పథకాల అమలులో అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అంతా సక్రమంగా జరగాలని, ప్రజల ఫీడ్ బ్యాక్ ఆధారంగా మార్పులు చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సీఎం సమీక్షించారు. ప్రజల నుంచి ఐవీఆర్?ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పాటు వివిధ అంశాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సమీక్ష జరిపారు. కొన్ని పథకాల విషయంలో వచ్చిన ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు.పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు అసంతృప్తి తెలిపిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తులు, వ్యవస్థలో లోపాల కారణంగా సమస్య ఉన్నట్లు తేలితే ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని, ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సీఎం సూచించారు.

### గేరు మార్చి వేగం పెంచుతాం

ఎరువుల సరఫరాపై సమీక్ష చేసిన సీఎం రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంపై అధికారులతో చర్చించారు. రైతులను కొత్త సాగు పద్ధతులపై వైపు తీసుకువెళ్లాలని, టెక్నాలజీ ఉపయోగాలు వివరించి ప్రోత్సహించాలన్నారు. మితిమీరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడకంతో క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని ఈ పరిస్థితి ప్రమాదకరం అన్నారు. పురుగుమందులతో పాటు డ్రోన్ల ద్వారా ద్రవ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు.రాష్ట్రంలో సామాజిక పింఛన్ల పంపిణీ ఉదయం 5 గంటలకు, 6 గంటలకు మొదలు పెట్టాల్సిన అవసరం లేదన్న చంద్రబాబు 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టి సాయంత్రం 6 లోగా పూర్తి చేయాలని సూచించారు. పింఛను పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అని ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో ఇంటి వద్దనే పింఛను అనే విధానం పక్కాగా అమలు కావాలని సీఎం సూచించారు. ఇంటి వద్ద కాకుండా వేరే ప్రదేశాల్లో పంపిణీ చేసినట్లు తేలితే కారణాలను విశ్లేషించాలన్నారు. ఉద్యోగులు లబ్ధిదారులతో గౌరవంగా వ్యవహరించాలని సీఎం సూచించారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ

### చిట్‌చాట్‌లో రేవంత్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,హైదరాబాద్:**

దేశంలోనే మొదటిసారి కులగణన నిర్వహించి చరిత్ర సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. పకడ్బందీగా సర్వే చేసి స వ రా చా ర ం సేకరించినట్లు సీఎం తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధిలేదని వారిని పరిగణనలోకి తీసుకోవడంలేదని తెలిపారు. 'ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా' అన్నారు.

**ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్**

రాష్ట్రంలో 56 శాతం బీసీలు, 17.5 శాతం ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమవుతాయని, ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని సీఎం పేర్కొన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ న ు ం చి ఇస్తున్నామన్నారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని వివరించారు. రాజకీయం కోసం చేయడం లేదని, ఈ డాక్యుమెంట్‌ను డెడికేటెడ్ కమిషన్ తీసుకొంటుందని, వారు తగిన నిర్ణయం తీసుకొంటుందని తెలిపారు.

**అసెంబ్లీలో కులసర్వే నివేదిక ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ - కులాల వారిగా ఎంతమంది ఉన్నారంటే?**

అసెంబ్లీలో 88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చామని 33 శాతం సీట్లు ఇచ్చామని వివరించారు. కోర్టు ఇచ్చిన క్రిమిలేయర్‌ను తిరస్కరించామన్నారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేసినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

**గత ప్రభుత్వం సర్వే రిపోర్టు ఎక్కడుందో తెలీదు**

కొందరు ఉప ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు, సిరిసిల్లలో కేటీఆర్ సూసైడ్ చేసుకుంటాడేమోనని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు? ఎలా చేసారు? ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. తాము ఎన్నికల కోసం కులగణన చేయలేదుని, అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే వారి తాపత్రయం అంతా అని సీఎంవివరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులపై స్పందించారు. ఇదంతా ప్రొసీజర్‌లో భాగమేనని పేర్కొన్నారు



## రాష్ట్రపతి ప్రసంగం

### ఆత్మవిశ్వాసం నింపింది : ప్రధాని మోడీ

**టి మీడియా, ఫిబ్రవరి 4,న్యూఢిల్లీ :**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ప్రధాని మోడీ లోక్‌సభలో మాట్లాడుతూ .. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. నాలుగోసారి దేశ ప్రజలు తమని ఆశీర్వదించారని అన్నారు. వికసిత్ భారత్ తమ లక్ష్యమని అన్నారు.21వ శతాబ్దంలో 25 శాతం గడిచిపోయిందని, పదేళ్లలో 25కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారని అన్నారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాల్సి వుందని అన్నారు. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అని నినాదాలు ఇచ్చారని అన్నారు. కొందరు నేతలు భవనాలు నిర్మించుకోవడంపైనే దృష్టి పెట్టారని, కానీ తాము ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వడంపై దృష్టిసారించామని అన్నారు. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. కొందరు నేతలు పేదలతో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపిస్తారని అన్నారు.



## డబుల్ ఇంజన్లు క్రాష్ అయ్యాయి

అఖిలేష్ యాదవ్

మిగతా 3లో..

# రుణం ఇప్పిస్తానని ఇల్లే రాయించుకున్నాడు

- వెలుగుచూసిన దళారి మోసం

**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,హైదరాబాద్ :**

నిరుపేద కుటుంబానికి చెందిన నిరక్షరాస్యులను లక్ష్యంగా చేసుకొని వారిని మాయమాటలతో నమ్మించాడు. తియ్యని మాటలతో వారి ఇంటిని ఓ దళారి, తన భార్య పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దళారి చేసిన మోసంతో ఓ కుటుంబం రోడ్డున పడ్డ ఘటన బేగంపేట పోలీస్? స్టేషన్? పరిధిలో చోటుచేసుకుంది. తమ తాతల కాలం నాటి ఇల్లు తమ పేరున లేదని, రుణం చెల్లించలేదని జప్తు కోసం బ్యాంకు అధికారులు రావడంతో మోసపోయామని గుర్తించిన కుటుంబ సభ్యులు ఆత్మహత్యాయత్నం చేశారు.



**బాధితులకు తెలియకుండా ఇల్లు రిజిస్ట్రేషన్**

వివరాల్లోకి వెళ్తే బేగంపేట పరిధిలోని ప్రకాశ్‌నగర్‌లో ఉండే భూషణ్ అనే వ్యక్తి కుమార్తె వివాహం కోసం లోన్ ఇప్పించాలని దినకర్ అనే దళారిని సంప్రదించాడు. వీరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న దినకర్ ప్రైవేటు ఫైనాన్సర్ వద్దకు తీసుకువెళ్లాడు. రుణం కావాలంటే ముందస్తుగా సంతకాలు చేయాల్సి ఉంటుందని చెప్పాడు. వారి ఇంటిని దినకర్? తన భార్య రజినికి విక్రయించినట్లుగా సంతకాలు చేయించుకున్నాడు. ఈ విషయం ఆలస్యంగా తెలియడంతో ఇంటి యజమాని భూషణ్ వాపోయారు.

**ఇంటిని జప్తు చేసేందుకు రావడంతో ఉద్రిక్తత**

అక్రమంగా ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించుకున్న అనంతరం దినకర్, హైదర్ గూడ మహారాష్ట్ర బ్యాంక్?లో భూషణ్ ఇంటి పేరిట రూ. కోటి రూపాయలు రుణం తీసుకున్నాడు. తీసుకున్న రుణానికి ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు ఈరోజు(ఫిబ్రవరి 04న) మధ్యాహ్నం సమయంలో ఇంటిని జప్తు చేసేందుకు రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాము మోసపోయామని గ్రహించిన బాధిత కుటుంబంలోని భరత్, అనసూయ, భూషణ్?లు ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. ఇదే విషయమై బాధిత కుటుంబానికి చెందిన న్యాయవాది కల్యాణ్ దిలీప్ విజ్ఞప్తి మేరకు బ్యాంకు అధికారులు వారం రోజులు గడువు ఇచ్చారు. వీరికి రుణం ఇప్పిస్తానని మోసం చేసిన దినకర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. వీలైనంత త్వరగా దినకర్‌ను అరెస్ట్ చేసి కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు పోలీసులను కోరారు.

# సృజనాత్మకతను వెతికి తీసేది సైన్స్ ఫెయిర్

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో సైన్స్ ఫేర్ వేడుకలు రెండో రోజు కూడా ఘనంగా నిర్వహించారు. రెండో రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ బీచుపల్లి యాదవ్ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల ప్రయోగ నమూనాలు పరిశీలించారు. కొన్ని సైన్స్ నమూనాలు, ప్రాజెక్టులు, మెడికల్ క్యాంపులను సందర్శించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ అనేక నమూనాల ప్రదర్శనను చూసిన విద్యార్థులకు తాము కూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన విద్యార్థులలో కలుగుతుంది. ఇది సందర్శించిన వారికి విజ్ఞానశాస్త్రం ఏమి చేయగలదో అర్థమవుతుంది. ఎగ్జిబిషన్ కంటెంట్‌లో భాగంగా పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాలను నేపథ్యము విజ్ఞానశాస్త్ర ప్రదర్శన ముందు ఆకర్షణీయంగా ప్రదర్శించవచ్చు. ప్రదర్శించిన విషయం పరిశోధన సమయంలో విద్యార్థులు కృషి చేసిన అంశాలను కలిగి ఉంటుంది. పాఠశాలలో నిర్వహించే ఇలాంటి సైన్స్ ఫేర్ వేడుకలే విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తయారు చేసే వేదికలు అన్నారు. విద్యార్థిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెతికి తీసేది సైన్స్ ఫెయిర్ అన్నారు. భారతదేశం 1969 లో ఇస్రోను ఏర్పాటు చేసిందని, భారత మొదటి ఉపగ్రహం ఆర్యభట్ట అని, భారతదేశం టెలివిజన్, టెలి కమ్యూనికేషన్, రేడియో , వాతావరణ, ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఒకప్పుడు యుద్ధ విమానాలు, యుద్ధ ట్యాంక్, రాడర్ వంటి టెక్నాలజీకి ఇతర దేశాలపై ఆధార పడిన మన దేశం ప్రస్తుతం స్వదేశీ పరిజ్ఞానంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ఇతర దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుందని మన దేశ గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆత్మస్థైర్యం నింపేందుకే అధ్యయన కమిటీ

- మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**

కె.సి.ఆర్ హయాములో రైతు రాజు కాంగ్రెస్ హయాములో రైతుల ఆత్మహత్యలు. రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్ అని, మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఇబ్రహీం పట్నం, తదితర ప్రాంతాలలో కమిటీ సభ్యులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీం పట్నంలో రుణ మాఫీ కాక రైతు భరోసా లేక దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటాం అని మనోధైర్యం నింపారు. అనంతరం జరిగిన సమావేశములో మాట్లాడుతూ దగాపడ్డ రైతుల సమస్యల చూసి చలించిన కె.సి.ఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాదించినారని అన్నారు. 9సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణ మాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి వినూత్న పథకాలు సృష్టించి నిముషం పాటు కూడా కరెంట్ కోత లేకుండా చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. వలసలు వెళ్లిన రైతులు తిరిగివచ్చి పాడిపంటలతో కుటుంబాలు విలసిల్లెల కె.సి.ఆర్ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట 2లక్షల రుణ మాఫీ, రైతు భరోసా 15000, ధాన్యం పై 500బోనస్, కౌలు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేసిందని దుయ్య బట్టారు. రైతు సంక్షేమ పథకాలు యెగ్గొట్టడంతో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలములో 418మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని అన్నారు. తమ పర్యటనలో రైతు కుటుంబాల బాధలు చూసి చలించి పోయినామని అన్నారు.



చిన్నారులు కన్న తల్లి కన్నీటి చుక్కలు తుడువడం చూస్తుంటే కడుపు తరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. రైతులలో ఆత్మస్థైర్యం నింపి మీ తరుపున బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన రైతు హామీలు అమలు చేసే వరకు పోరాడతామని కాబట్టి ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు.

# విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి4, మేడ్చల్:**



శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా తనను ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ గారు మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత శ్రీ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, శాసనసభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తాను" అని పేర్కొన్నారు. అలాగే, పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# 100% ఆస్తిపన్ను వసూలు చేయడం లక్ష్యం

- దుండిగల్ మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, ఫిబ్రవరి 4, మేడ్చల్:**

జిల్లా ఎడిషనల్ కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ రెవెన్యూ సెక్షన్ పైన రివ్యూ మీటింగ్ తీసుకున్నారు, ఈ సమావేశంలో ముఖ్యంగా 100% ఆస్తిపన్ను వసూలు చేయడం లక్ష్యంగా పనిచేయాలని, అదేవిధంగా అండర్ అసెస్ మెంట్ మరియు అన్ అసెస్ మెంట్ గుర్తించి వెంటనే ఆస్తి పన్ను విధించాలని, ప్రతిరోజు ఉదయం 8 గంటల వరకు టాక్స్ కలెక్షన్ ఫీల్డ్ లో ఉండాలని సూచించినారు, మున్సిపల్ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా ఆస్తి పన్నుయజమానుదారులందరూ సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడగలరని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య ,వార్డ్ ఆఫీసర్లు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారించాలి

- డాక్టర్. జిల్లెల చిన్నారెడ్డిని కలిసిన రైతులు

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**

వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం రేవల్లి మండలం గౌరిదేవిపల్లి, నాగపూర్ గ్రామాలకు చెందిన రైతులు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జల్లెల చిన్నారెడ్డిని కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లో ఆ గ్రామాల రైతులు, ప్రజలు చిన్నారెడ్డిని కలిసి సమస్యలను విన్నవించారు. గతంలో పలు కాలువల నిర్మాణంలో గ్రామానికి చెందిన తమ భూములు ముంపుకు గురయ్యాయని, ప్రస్తుతం డిండి ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో కూడా మిగిలిన భూములు కూడా ముంపుకు గురవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డిండి ప్రాజెక్టు కాలువ నిర్మాణం పనులను ఇతర ప్రాంతాలకు మరలించాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు. అందుకు చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించారు.

# కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్స్ బృందం

- పట్టణ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని స్పష్టీకరణ

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**



బి.ఆర్.ఎస్ సీనియర్ కౌన్సిలర్స్ లక్ష్మి నారాయణ, బండారు.కృష్ణ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ కౌన్సిలర్స్ బృందం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ, బండారు.కృష్ణ మాట్లాడుతూ గతములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వములో పట్టణములో పలు అభివృద్ధి కార్యక్రమాలు రోడ్ల విస్తరణ,పార్కుల సుందరీకరణ, చెర్వుల మరమ్మతులు పాటు ఆహ్లాదకరమైన ట్యాంకు బండ్ లు నిర్మించి మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. మేము ఎప్పుడు కూడా ప్రజా సమస్యల కోసం,పట్టణ అభివృద్ధి కోసం మీకు సహకరిస్తామని మీరు కూడా గతములో జరిగిన అభివృద్ధికి తోడుగా ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి తోడ్పడాలని కోరారు. అదేవిధంగా రాబోవు వేసవి కాలంలో నీటి ఎద్దడి,కరెంట్ సమస్యలు,పట్టణ పరిశుభ్రత తదితర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కమిషనర్ ను కలసిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,మాజీ కౌన్సిలర్ కంచె.రవి,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,నాయకులు స్టార్.రహీమ్, నందిమల్ల.రమేష్, ప్రభాకర్,వజ్రాల.రమేష్ తదితరులు ఉన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం

**టీ మీడియా, ఫిబ్రవరి 4, మేడ్చల్:**



అబ్దుల్లాపూర్ నియోజక వర్గంలోని దుండిగల్ మున్సిపల్ డి. పోచంపల్లి గౌడ సంఘం యొక్క నూతన కార్యవర్గము మంగళవారం రోజున ఎన్నుకొన్నారు నూతన అధ్యక్షులుగా పి. శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎం నవీన్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ఈ వేణు గౌడ్ డైరెక్ట్ ఆఫ్ వర్కింగ్ ఎం. రాము గౌడ్, పి. శారదలను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులుపి. లక్ష్మీనారాయణ, ఎం. లింగం గౌడ్ ని మర్యాదపూర్వకంగా సత్కరించరు. ఎన్నుకోబడిన వారు సంఘం యొక్క అభివృద్ధి కోసం ఎప్పుడూ కూడా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి . సుధాకర్ గౌడ్,పి . శ్రీధర్ గాడ్,పి . మైనయ్య గౌడ్ పి . నారాయణ గౌడ్,పి . జంగయ్య గౌడ్, శ్రీధర్ గౌడ్,పి . ఎల్లాగౌడ్,మహేష్ గౌడ్, రాజేశ్వర్, గౌడ్, ఎం. క్రిష్ణ గౌడ్, ఎం. లక్ష్మినారాయణ,ఎం. రవికుమార్ ఎం. శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

- కమిషనర్‌కు వినతి

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలోని 24 వ వార్డులో ఉన్న సమస్యల పైన బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ ప్రజల సమస్యలను తెలుసుకొని వార్డులో గుంతలుగా మారిన రోడ్లను సిసి రోడ్లు నిర్మించాలని,కాలనీలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించాలని, నిరుపయోగంగా మారిన బోరుకు మరమ్మతులు చేయించాలని, ప్రజా కవి కాళోజి పార్కులో ఉన్నటువంటి మోనోకార్పోస్ వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చెట్లను తొలగించాలని సాంకేతిక కారణాలు వల్ల ఆగిపోయిన అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్లు కరెంటు, 500 సబ్సిడీ గ్యాస్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజ్ నవీన్, అరవింద్ నాయుడు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు రవి, పట్టణ ఉపాధ్యక్షులు రాఘవేందర్ సాగర్, భూత అధ్యక్షులు నీలేష్ , చర్లపల్లి తేజ పాల్గొన్నడం జరిగింది.

# ఎల్లమ్మ బల్లారి ఉత్సవాలకు ప్రత్యేక పూజలు

**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,ఆత్మకూర్:**



ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానపురంలో ఎల్లమ్మ బండారి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఆత్మకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ చెన్నయ్య ,గోపాన్ పేట్ మాజీ సర్పంచ్ అంజి యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు తిరుపతన్న ,రవి , రవీందర్ రెడ్డి , మల్లేష్ ,ఆంజనేయులు ,కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి జనాభా తగ్గించే కుట్ర

- బారాస అధికార ప్రతినిధివాకిటి.శ్రీధర్

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**

బి.సిల కులగణన సమగ్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధితో పాటు ఇతరులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాకిటి .శ్రీధర్ మాట్లాడుతూ కేవలం బి.సి ఓట్ల కోసం కులగనన చేపట్టి ప్రభుత్వం తూ తూ మంత్రంగా సర్వే చేపట్టి 50శాతం పైగా ఉన్న బి.సి జనాభాను 42శాతం చూపెట్టడం విచారకరమని అన్నారు. సమగ్ర కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బీచుపల్లి యాదవ్, దేవార్ల.నరసింహ,రావుల.అశోక్ రెడ్డి ఉన్నారు.



**అప్రజాస్వామిక అరెస్టులు**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని న్యాయమైన సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బయలుదేరుతుండగా వనపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు పోలీసులు అరెస్టు చేయడం హేనమైన చర్యని వారు ఖండించారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ , సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, కొంకలపల్లి మాజీ సర్పంచ్ జగదీష్, పాత తాండ మాజీ సర్పంచ్ గౌడ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం పూర్తయిన ఇప్పటికీ పెండింగ్ బిల్లులు పూర్తి చేయకుండా సర్పంచుల అష్ట కష్టాలు పెడుతున్న ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజా పాలన ప్రజలకు అందరికీ మేలు జరుగుతుందని నీతి మాటలు మాట్లాడి తీరా ఎన్నికలో గెలుపొంది తర్వాత ఎవరి సమస్యలు పట్టించకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని ఖండించారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ

**టీ మీడియా, ఫిబ్రవరి 4, వనపర్తి బ్యూరో :**



వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ పై బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి రాజీవ్ చౌరస్తాలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో జిల్లాలో 30 వేల వేతన జీవులు పన్ను మినహాయింపు లబ్ధి పొందనున్నారని పట్టణ అభివృద్ధికై లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ ఏర్పాటుతో ఒక నగరపాలిక 18 మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు అందనున్నాయని రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారని పాలమూరులో సోమశిల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లు ఎంపికైతే నిధులు విడుదలై యువతకు ఉపాధితో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందనున్నదని చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహంలో భాగంగా క్రెడిట్ గ్యారెంటీ పెంపుతో సూక్ష్మ చిన్న తరహా లకు 5 కోట్ల నుండి 10 కోట్లకు పెంపు స్టార్టప్ లకు 10 కోట్ల నుండి 20 కోట్ల వరకు గ్యారెంటీ రుసుము పెంచడంతో ఉమ్మడి జిల్లాలో టీఎస్ ఐపాస్ ద్వారా 30 వేల మంది వివిధ పరిశ్రమలకు అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 18 వేల పైన రిజిస్టర్ చేసుకున్నారని వీటికి ప్రోత్సాహకాలు అందితే రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని భారత నెట్ ప్రాజెక్ట్ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలకు బ్రాండ్ బ్యాండ్ సేవలతో అంతర్జాల సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఏ. సీతారాములు, రామన్నగరి వేంకటేశ్వర రెడ్డీ, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, గజరాజుల తిరుమలేష్, మధు రెడ్డి, గోపీనాథ్ యాదవ్, పట్టణదంతోజు నవీన్, సూగురు రాములు , రాఘవేంద్ర సాగర్, అరవింద నాయుడు, మండ్ల రాజు, పట్టణ అధ్యక్షులు చాణక్య, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవి , ఖలీల్ , కాటోమోని కృష్ణ గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ సాంకేతిక నిపుణుడిగా కూరపాటి రాజశేఖర్

**టీ మీడియా , పిబ్రవరి 4,కాప్రా:**



జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతికనిపుణుడిగా కూరపాటి రాజశేఖర్ ఎంపికయ్యాడని సీఆర్ పి ఎఫ్ పాఠశాలప్రిన్సిపల్ డి అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ మేరకు దేశస్థాయి పోటీలకు ఎంపికైన సీఆర్ పి ఎఫ్ పాఠశాల ఫిజికల్డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్ ను పాఠశాల బృందం శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 8-12వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాజశేఖర్ సాంకేతిక నిపుణుడిగావ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులనుఉన్నతశిఖరాలకుతీర్చిదిద్దినందుకే నాకు దేశస్థాయిలో అత్యుత్తమ స్థానం లభించిందని రాజశేఖర్తెలిపారు. దేశస్థాయి సాంకేతిక నిపుణిడిగా ఎంపికవ్వడంతో నాపై మరింతబాధ్యత పెరిగిందని, క్రీడాకారులకు జాతీయస్థాయిలో రాణించేలా కృషిచేస్తానన్నారు. డీఐజీపీ అనిల్ మింజ్, ఆశాజీకుమార్, హరిశంకర్,ఉపాధ్యాయులు, క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

# ప్రజా రైతు సంక్షేమ బడ్జెట్

**టీ మీడియా, ఫిబ్రవరి 4, ఆత్మకూరు:**



ఆత్మకూరు మండలంలో గాంధీ చౌక్ దగ్గర మండల బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత, ఈ శ్రమ,వార్షిక ఆదాయం 7 ఏడు నుంచి 12 లక్షల ఆదాయం ఉన్నవారికి జీరో టాక్స్, పీఎం కిసాన్ 6 వేల నుంచి 10 వేలకు పెంచుట, డీఏపీపై 300రూ తగ్గింపు మొదలైన ప్రజా రైతు సంక్షేమ బడ్జెట్ పై హర్షం తెలియజేస్తూ దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నందుకు వర్షం వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాటానికి మండలంలో ఒక టీమును ఏర్పాటు చేస్తాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ సాధారణ ప్రజలకు అనుకూలంగా ఉంది రాష్ట్రం ప్రకటించిన ఆరు గ్యారంటీలో అమలులో విఫలం అయ్యిందని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి , వల్లభ దాస్ అనిల్ గౌడ్ ,ఎల్లన్న ,మేడపల్లి మాసన్న ,వడ్డే నరసింహ ,నీలా రెడ్డి , దండు రవి ,నవిన్ ,రామకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి ,ఆగిరి అశోక్ కుమార్ ,మేడపల్లి శంకర్, సాయి, లక్ష్మీనారాయణ, నగేష్ గౌడ్, ములమల్ల అశోక్, గోపనుపేట్ బాలరాజ్, కత్తెపల్లి రాఘవేందర్, గోపాల్ రెడ్డి, నరసింహ. ఆరేపల్లి వేణు గారు,అశోక్ కుమార్, సమరసింహం, జి శ్రీనివాసులు, గుంటిపల్లి నడిమిటి రవి , రాము, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ వైద్యుల దినోత్సవం

**టీ మీడియా, ఫిబ్రవరి 4, ఆత్మకూరు :**



అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్న మహిళ వైద్యులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మహిళ వైద్యులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తుందని వైద్యులు పునర్జన్మనిస్తారని ఆపద సమయంలో అన్ని వేళలు అందుబాటులో ఉంటూ బాధితులకు చికిత్సలు అందించి వారికి పునర్జన్మ ఇస్తారని వారి సేవలను కొన్ని ఆడుతూ ఇది సేవలను వెలకట్టలేనివి అని అన్నారు జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్య సేవ అందిస్తున్న మహిళ డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మహిళా వైద్యులు డాక్టర్ భవాని, డాక్టర్ రూప శ్రీ డాక్టర్ నికిత, హెల్త్ సూపర్వైజర్ ఏ.సురేందర్ గౌడ్, ఆదిలక్ష్మి,నాగేశ్వర్ రెడ్డి షేక్ హైమద్,ఏఎన్ఎంలు శారద,ఉమామహేశ్వరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# రాబోయే 3 రోజులు జాగ్రత్త

## సూర్యుడి భగభగలు ఖాయం



**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,హైదరాబాద్ :**
రాష్ట్రంలో భానుడి ప్రతాపం మొదలైనట్లే కనిపిస్తోంది. మధ్యాహ్నం వేళ ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలను దాటుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మూడు రోజులు పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. రాబోయే 3 రోజులు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఉంటుందని వాతావరణ విభాగం పేర్కొంది. ఈరోజు రాష్ట్రంలో సరాసరి కనిష్ఠంగా 18డిగ్రీలు, గరిష్ఠంగా 34డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వేడిగాలులు వీస్తున్నాయని, ఆ ప్రభావం వల్లే ఎండ తీవ్రత పెరుగుతోందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

**ఫిబ్రవరి 15 తర్వాత ఎండలు మండిపోతాయి**
మరోవైపు పెరుగుతున్న ఎండ తీవ్రతకు తగ్గట్లుగా మన ఆహార అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం రాత్రి చలి, మధ్యాహ్నం ఎండతో చాలా మంది జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారు. అందుకే చిన్న పిల్లలు, వృద్ధులు బయటి ఆహారం జోలికి వెళ్లకపోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో నీటి శాతం పెంచే తాజా పండ్లను అధికంగా తీసుకోవాలి. చిన్న పిల్లలకు పానీపూరి, జంక్ ఫుడ్, నూనెతో చేసిన వేపుళ్లు, హోటల్ పదార్థాలు పెట్టొద్దు. మెదడు చురుగ్గా ఉండేలా డ్రై ఫ్రూట్లు అధికంగా ఇవ్వాలి. వాల్‌నట్స్, బాదం అందించాలి. మజ్జిగ, కొబ్బరి నీరు, జావ తాగిస్తే మేలు. ఇక వృద్ధులు మాత్రం త్వరగా జీర్ణం అయ్యే ఆహారం తీసుకోవడం మంచిది. అప్పుడే అనారోగ్యం దరి చేరకుండా ఉంటుంది. మాంసాహారానికి బదులుగా శాఖాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పెరుగు, మజ్జిగ, పీచు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు, తిన్న ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు సహకరిస్తాయి. ఈ సమయంలో అధికంగా లభించే ఆరెంజ్, ద్రాక్ష, జామ పండ్లు తీసుకోవాలి.

# లేబర్ కోడులకి వ్యతిరేకంగా,

- సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్




**టి మీడియా, ఫిబ్రవరి 4,అన్నమయ్య :**
జిల్లా, రైల్వే కోడూరులో సిఐటియు ఆఫీసులో, సి.పుల్లయ్య అధ్యక్షతన, సిఐటియు, మండల సమన్వయ కమిటీ సమావేశం, జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, పాల్గొని మాట్లాడుతూ, కార్మికుల పోరాడి సాధించుకున్న, 29 కార్మిక చట్టాలను, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు కోడులుగా, మార్చి, పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చారన్నారు. వీటిని ఏప్రిల్ నుండి అమలు చేయడానికి, రాష్ట్రపతి ఆమోదం పొందారు, ఎప్పుడైనా అమలులోకి రావచ్చు, గతంలో కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా సమ్మె చేసిన ఫలితంగా , తాత్కాలికంగా తగ్గారు, తిరిగి ప్రారంభించడానికి ముందుకు పోతుంది, కనీస వేతనాలు చట్టాన్ని, కుదించడం, ఎనిమిది గంటల పనిని, 12 గంటలకు పెంచడం, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, లాంటి సామాజిక భద్రత ఉన్న కొద్దిపాటి హక్కులను తొలగిస్తున్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కును, నిర్వీర్యం చేస్తున్నారన్నారు, ఔట్సోర్సు, ట్రైనీ, ఆప్రెంటిసి, గౌరవ వేతనం డైలీ వేజ్, పేరుతో శాశ్వతమైన పనుల్ని, తక్కువ వేతనాలతో, పని చేయించుకొని దోపిడీ చేస్తున్నారని తెలిపారు. నేడు పెట్టిన బడ్జెట్, ఉద్యోగులు కార్మికులకి, ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. అంబానీ ఆద నీలాంటి, కార్పొరేట్లకు, లాభాలు దోచుపెట్టే, బడ్జెట్ అన్నారు. బడ్జెట్లో అన్ని వర్గాల ప్రయోజనాలు విస్మరించారన్నారు. కావున దేశవ్యాప్తంగా నేడు ఐదో తేదీ సిఐటియు ఆధ్వర్యంలో జరిగే, లేబర్ కోడులకి వ్యతిరేకంగా జరిగే ధర్నాలో రాష్ట్ర పిలుపు కమిటీ మేరకు జిల్లాలో ధర్నాలు, నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, మాట్లాడుతూ, రేపు ఉదయం, 5 తేదీ బుధవారం, ఉదయం 10 గంటలకి, రైల్వే కోడూర్, టోల్గేట్, గాంధీ విగ్రహం వద్ద, జరిగే ధర్నాకి, సిఐటియు అనుబంధ సంఘాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఏపీఎండిసి, పోరాట యూనియన్, జేఏసీ కన్వీనర్, ఆర్ వెంకటేష్, సిఐటియు, ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య,సహాయ కార్యదర్శి, ఎం.శ్రీనివాసులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్,ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక సంఘం, నాయకులు, ఎం సుబ్బరాయుడు, గ్రామ సేవకుల వీఆర్ఏ సంఘం, నాయకులు లక్ష్మీకర్, కుమార్ పాల్గొన్నారు. ఐకెపి వివో సంఘ నాయకులు, నగిరిపాటి ఆనందు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు వెన్నెల, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బి.రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- మహిళా ఎస్ఐ దుర్మరణం..!
- మరో వ్యక్తి అక్కడికక్కడేబలి





**టీ మీడియా , పిబ్రవరి 4,గొల్లపల్లి :**
అతివేగానికి ఇద్దరి ప్రాణాలను బలి తీసుకుంది. జగిత్యాల జిల్లా గొల్లపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మహిళ ఎస్ఐతోపాటు మరో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మహిళా ఎస్ఐ కొక్కుల శ్వేత గొల్లపల్లి నుంచి జగిత్యాలకు వస్తుండగా, చిల్వాకోడూర్ దగ్గర బైక్‌ను తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న జగిత్యాల హెడ్‌క్వార్టర్స్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్వేత తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే ఆమె మృతి చెందింది. ఆమెతోపాటు బైక్‌పై వస్తున్న వ్యక్తి కూడా అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. శ్వేత గతంలో వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వేణు గోపాల్ రెడ్డి కుటుంబాన్ని -పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా, ఫిబ్రవరి 4, మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ రాయల్ పార్క్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు.కొద్ది రోజుల క్రితం తన వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మైనంపల్లి హన్మంత్ రావు, కూన శ్రీశైలం గౌడ్, భూపతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి మరణం చాలా బాధాకరమన్నారు.అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు.ప్రభుత్వం తరుపున వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాల్టి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,బొంగురి కిషోర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,గారిశే రాజు, రాజేష్ ఉప్పల, శివ కుమార్ గౌడ్, పూర్ణచందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీలు



**టీ మీడియా, ఫిబ్రవరి 04, రామకృష్ణాపూర్:**
మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక సంధర్భనలో భాగంగా పుర కార్యాలయంలో వివిధ విభాగాల పనుల గురించి తెలుసుకొని ఇంటి పన్నులు,ట్రేడ్ లైసెన్సులు 100% వసూలు చేయాలని,పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని ఆదేశించారు.అలాగే నర్సరీని సందర్శించి మొక్కల పెంపకము పూర్తిచేయాలని,డంప్ యార్డు ను పరిశీలించి బయో మైనింగ్ నిర్మాణము త్వరగా చేయాలని చెప్పారు.అనంతరం అమృత్ 2.0 కు సంబంధించి నిర్మాణము ఎస్ ఆర్ కె స్కూల్ ముందు,అమ్మ గార్డెన్ వెనుక ప్రాంతములో చేపట్టిన వాటర్ ట్యాంకు ల నిర్మాణము త్వరగా పూర్తి చేసి పట్టణంలోని ప్రజలకు నీటి సరఫరా చేయాలయాని అన్నారు.ఈ కార్యక్రమంలో పుర కమిషనర్ జి. రాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్



**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,హైదరాబాద్:**
రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు ఓ ఫోన్ కాల్ కలకలం రేపింది. సెక్రటేరియెట్‌ను బాంబు పెట్టి పేల్చేస్తామని ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. 3 రోజులుగా ఫోన్ కాల్ రావడంతో సచివాలయాన్ని తనిఖీ చేశారు. అది ఫేక్ కాల్ అని తేలడంతో ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీశారు.
**వివరాల్లోకి వెళ్తే :** హైదరాబాద్ లంగర్ హౌజ్?కు ప్రాంతానికి చెందిన సయ్యద్ మీర్ మహ్మద్ అలీ గత మూడు రోజుల నుంచి సచివాయలాన్ని బాంబు పెట్టి పేల్చేస్తామని ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తనకు సంబంధించి ఓ సమస్యపై ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నానని, అధికారులు స్పందించక పోవడంతో బెదిరింపులకు పాల్పడినట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలవడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. సయ్యద్? మీర్? మహ్మద్?పై కేసు నమోదు చేసిన పోలీసులు ఈ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# చర్లపల్లి పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం



**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,హైదరాబాద్:**
హైదరాబాద్‌లోని చర్లపల్లి పారిశ్రామిక వాడలో ప్రమాదవసత్తుఈరోజు సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పారిశ్రామికవాడలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి.మంటలు భారీగా ఎగసిపడుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మంటల ధాటికి కెమికల్ ఫ్యాక్టరీలోని రసాయన డ్రమ్ములు పేలిపోతున్నాయి. అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ విస్తరించింది. దీంతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్ రాజు



**టీ మీడియా, ఫిబ్రవరి 4 ,హైదరాబాద్:**
సినీ నిర్మాత దిల్ రాజు మంగళవారం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు ఇంట్లో ఆదాయ పన్ను అధికారులు తనిఖీలు చేసిన సంగతి విదితమే. ఆయన వ్యాపారాలకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఐటీ అధికారులు దిల్ రాజుకు నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో డాక్యుమెంట్లు, బ్యాంక్ స్టేట్ మెంట్‌లను ఆయన ఐటీ అధికారులకు అందించినట్లు సమాచారం. సంక్రాంతి పండగ సందర్భంగా దిల్‌రాజు భారీ బడ్జెట్ సినిమాలు విడుదల చేయడంతో సినీ నిర్మాణం, సినిమాల విడుదల తర్వాత లాభాల వ్యవహారంపై అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తుంది. దిల్ రాజుతో పాటు పలువురు దర్శక నిర్మాతల ఇళ్లల్లో కూడా ఐటీ సోదాలు జరిగిన విషయం విదితమే.

# తిరుచ్చిపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి అభయం



**టి మీడియా, ఫిబ్రవరి 4, తిరుపతి :**
సూర్యజయంతిని పురస్కరించుకొని శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రథసప్తమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపీనాథ్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ముని కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రథసప్తమి సూర్యనమస్కారాలు

**టీ మీడియా,ఫిబ్రవరి 4,గోదావరిఖని :**
టీటీడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే 8 ఇంక్లైన్ కాలనీ లోని,శ్రీవాణి విధ్య నికేతన్ హై స్కూల్ నందు మంగళవారం రథసప్తమి ని పురస్కరించుకొని విద్యార్థులతో సూర్య నమస్కారాలు,యోగా ఆసనాలు,యోగ టీచర్స్ చేయంచడం జరిగింది.విద్యార్థులకు ఆదిత్య హృదయ పారాయణం,సూర్యుని యొక్క శక్తిని గురించి,సూర్య నమస్కారాల వల్ల కలిగే లాభాల గురించి పిల్లలకు అర్థం అయ్యేలా రథ సప్తమి విశిష్టతను చాలా చక్కగా పిల్లలకు వివరించారు.విద్యార్థులకు క్షిరన్నా ప్రసాదాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యోగ టీచర్స్ ఎం.బాలయ్య,ఎం.ముత్తయ్య,కరస్పండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్,ప్రిన్సిపాల్ గూళ్ళ మానస,ఉపాధ్యయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# చిట్ ఫండ్ ఆర్థిక మోసం

**-కేసు నమోదు**



**టి మీడియా,ఫిబ్రవరి 4, నరసరావుపేట :** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సాయి సాధనా చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులపై మొత్తం పెట్టుబడిదారులను మోసం చేసినందుకు క్రైమ్ నెం. 22/2025 కింద కేసు నమోదు చేయబడినట్లు సీఐ చరణ్ వీ ం డ ి య ా ా క ు వెల్లడించారు.ఫిర్యాదుదారు వేలూరి సుబ్బా రెడ్డి ఇచ్చిన సమాచారానికి అనుగుణంగా, పాలడుగు పుల్లారావు (మేనేజింగ్ డైరెక్టర్) మరి కొందరు భాగస్థులు పై కేసు నమోదు చేశామన్నారు.ఫిర్యాది మరియు అనేక మంది పెట్టుబడిదారులు చిట్ ఫండ్ పాలిసీలలో నిధులు చెల్లించినా, నిర్వాహకులు చిట్టీల వేలం నిర్వహించకుండా సేకరించిన మొత్తాన్ని అక్రమంగా దుర్వినియోగం, మోసంచేసిపారిపోయారు.పెట్టుబడిదారులు నిధులు పెట్టే ముందు జాగ్రత్తలు పాటించాలని, మోసపోతున్నట్లు అనుమానం ఉన్న పక్షంలో నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సీఐ చరణ్ పిలుపునిచ్చారు.

# మాడ వీధుల్లోని గ్యాలరీలలో టిటిడి ఈవో పరిశీలన



**టి మీడియా, ఫిబ్రవరి 4, తిరుమల:**
రథసప్తమి సందర్భంగా మాడ వీధుల్లోని గ్యాలరీలలో భక్తుల సౌకర్యాలను మంగళవారం ఉదయం టిటిడి ఈవో శ్రీ జె.శ్యామల రావు పరిశీలించారు.ఈ సందర్భంగా భక్తులకు ఉదయం అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు సౌకర్యాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం రాత్రి నుంచి క్రమంగా అన్నప్రసాదాలు అందుతున్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్యాలరీలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.వాహన సేవల విరామ సమయాల్లో గ్యాలరీలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.గ్యాలరీలలో ఉన్న వివిధ ప్రాంతాల భక్తులతో మాట్లాడారు. భక్తులు ప్రశాంతంగా వాహన సేవలను వీక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, సిఈ శ్రీ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం



**టీ మీడియా, ఫిబ్రవరి 4, మేడ్చల్:**అబ్దుల్లాపూర్ నియోజక వర్గంలోని దుండిగల్ మున్సిపల్ డి. పోచంపల్లి గౌడ సంఘం యొక్క నూతన కార్యవర్గము మంగళవారం రోజున ఎన్నుకొన్నారు నూతన అధ్యక్షులుగా పి. శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎం నవీన్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ఈ వేణు గౌడ్ డైరెక్ట్ ఆఫ్ వర్కింగ్ ఎం. రాము గౌడ్, పి. శారదలను ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులుపి. లక్ష్మీనారాయణ, ఎం. లింగం గౌడ్ ని మర్యాదపూర్వకంగా సత్కరించరు. ఎన్నుకోబడిన వారు సంఘం యొక్క అభివృద్ధి కోసం ఎప్పుడూ కూడా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి . సుధాకర్ గౌడ్,పి . శ్రీధర్ గాడ్,పి . మైనయ్య గౌడ్ పి . నారాయణ గౌడ్,పి . జంగయ్య గౌడ్, శ్రీధర్ గౌడ్,పి . ఎల్లాగౌడ్,మహేష్ గౌడ్, రాజేశ్వర్, గౌడ్, ఎం. క్రిష్ణ గౌడ్, ఎం.లక్ష్మినారాయణ,ఎం. రవికుమార్ ఎం. శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్లు క్రాష్ అయ్యాయి

## అఖిలేష్ యాదవ్



**టి మీడియా, ఫిబ్రవరి 4,న్యూఢిల్లీ :**
పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రపతి చేసిన బడ్జెట్ ప్రసంగంపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, ఎంపి అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్తగా ఏమీ లేదు అని అన్నారు. మోడీ ప్రభుత్వం సాధించిన వివరాలేవీ రాష్ట్రపతి ప్రసంగంలో లేవని అఖిలేష్ విమర్శించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేపదే డబుల్ ఇంజన్లు అని చెబుతుంది. ఆ డబుల్ ఇంజన్లు క్రాష్ అయ్యాయి. దేశంలో అభివృద్ధిని తీసుకువస్తామన్న వారి వాగ్దానాలను నెరవేర్చడంలో ఈ డబుల్ ఇంజన్లు విఫలమయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మెట్రోలు, హైవేలు సమాజ్‌వాది పార్టీ హయాంలోనే అభివృద్ధి అయ్యాయని ఆయన నొక్కి చెప్పారు. కాగా, పార్లమెంటు సమావేశాల సందర్భంగా సభలో ఇటీవల జరిగిన మహాకుంభ మేళా విషాదాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట వల్ల ఎంతో మంది చనిపోయారు. వారి మృతదేహాలను ట్రాక్టర్ ట్రాలీతో పైకి లేపారు. ఈ తొక్కిసలాటలో ఎంతమంది చనిపోయారనే వివరాలను యోగి ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు? అని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. ప్రభుత్వం బడ్జెట్ గణాంకాలను వెల్లడించినట్లు.. మహాకుంభమేళాలో చనిపోయిన వారి సంఖ్యను కూడా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మహాకుంభమేళాకు సంబంధించి యోగి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అఖిలేష్ డిమాండ్ చేశారు.